క్లుప్తంగా

'ఆడుదాం ఆంధ్రా' ర్యాలీకి ఏర్పాట్లు



ఎన్‌ఏడీ ఫ్లై ఓవర్‌పై జెండాలు

విశాఖ విద్య: ఆడుదాం ఆంధ్రా కార్యక్రమానికి విస్తృత ప్రచారం కల్పించడానికి బుధవారం ఎన్‌ఏడీ సెంటర్‌లో నిర్వహించనున్న భారీ బైక్ ర్యాలీకి వైఎస్సార్‌సీపీ నాయకులు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. ర్యాలీలో పార్టీ రీజినల్ కో–ఆర్డినేటర్ వైవీ సుబ్బారెడ్డి, ఐటీ శాఖ మంత్రి గుడివాడ అమర్‌నాథ్, విశాఖ ఎంపీ ఎంవీవీ సత్యనారాయణ, అంతర్జాతీయ క్రికెట్ క్రీడాకారుడు అంబటి రాయుడు, పార్టీ పశ్చిమ, ఉత్తర సమన్వయకర్తలు ఆడారి ఆనంద్‌కుమార్, కేకే రాజు, పలువురు నాయకులు పాల్గొననున్నారు. దీనిలో భాగంగా ఎన్‌ఏడీ సెంటర్‌లో పార్టీ జెండాలను విస్తృతంగా ఏర్పాటు చేశారు.

రోషికి అభినందన

మల్కాపురం: శ్రీహరిపురం ప్రాంతానికి చెందిన రోషి సబ్ జూనియర్ బాక్సింగ్ పోటీల్లో చక్కటి ప్రతిభ చూపింది. ఈ మేరకు మంగళవారం పాఠశాల ఉపాధ్యాయులు, గ్రామ వాసులు ఆమెను అభినందించారు. ఈ నెల 8 నుంచి 11వ తేదీ వరకు జరిగిన 7వ విశాఖ డిస్ట్రిక్ సబ్ జూనియర్ బాయిస్ అండ్ గర్ల్స్ బాక్సింగ్ చాంపియన్ షిప్–2023 పోటీల్లో రోషి రెండో స్థానంలో నిలిచి వైఎస్సార్‌సీపీ ఉత్తర నియోజకవర్గ సమన్వకర్త కె.కె.రాజు చేతుల మీదుగా బహుమతి అందుకున్నారు. బాలికతో పాటు శిక్షణ ఇచ్చిన ఎస్.వి.రమణను అభినందించారు.

ఘనంగా అయ్యప్ప పూజలు

మల్కాపురం: అయ్యప్ప స్వామి మండల దీక్ష పూర్తయిన పలువురు భక్తులు మంగళవారం అయ్యప్పస్వామి పీఠం వద్ద ప్రత్యేక పూజలు చేపట్టారు. పారిశ్రామిక ప్రాంతానికి చెందిన పలువురు మాలధారణ భక్తులు పీఠం వద్దకు చేరుకుని స్వామియే అయ్యప్ప అంటూ నృత్యాలు చేస్తూ కీర్తనలు ఆలపించారు. గురుస్వామి పూజలు చేసి ఇరుముడు కట్టారు. కన్నెస్వాములు పీఠం వద్ద జ్యోతులు వెలిగించి పూజలు జరిపారు.

వీల్ చైర్ వితరణ



వీల్ చైర్‌ను అందజేస్తున్న కార్పొరేటర్ వాణి

విశాఖ విద్య: జీవీఎంసీ 57వ వార్డు సిద్ధార్థ నగర్ సచివాలయం పరిధిలో నడవలేని స్థితిలో ఉన్న షేక్ రహమాన్ సాహెబ్‌కు ఏటీఆర్ ట్రస్టు ద్వారా వైఎస్సార్ సీపీ పశ్చిమ నియోజకవర్గ సమన్వయకర్త ఆడారి ఆనంద్ కుమార్ వీల్ చైర్ వితరణగా ఇచ్చారు. వార్డు కార్పొరేటర్ ముర్రు వాణి నానాజీ మంగళవారం దాన్ని సాహెబ్‌కు అందజేశారు. కార్యక్రమంలో సచివాలయ కన్వీనర్ చెంగల ఈశ్వరరావు, పిన్నింటి అప్పలరాజు, శరగడం వెంకటలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

కారును ఢీకొట్టిన లారీ

తప్పిన ప్రమాదం



హెచ్‌పీసీఎల్ కల్యాణి గేటు వద్ద కారును ఢీకొట్టిన లారీ

మల్కాపురం: మలుపు తిప్పుతున్న కారును లారీ ఢీ కొట్టింది. ఈ ఘటనలో రెండు వాహనాలు రోడ్డుకు అడ్డంగా ఉండటంతో ట్రాఫిక్ జామైంది. వివరాలు.. మల్కాపురం నుంచి సింధియా వైపు మంగళవారం కారు ప్రయాణిస్తుంది. హెచ్‌పీసీఎల్ కల్యాణి గేటు వద్ద యూ టర్న్ తీసుకుంటున్న కారును వెనుక నుంచి వస్తున్న లారీ ఢీ కొట్టింది. కారులో ఉన్న వారు స్వల్ప గాయాలతో బయట పడగా కారు కుడి భాగం పాక్షికంగా దెబ్బతింది.రెండు వాహనాలు రోడ్డు మధ్యలో నిలిచిపోవడంతో ఉద్యోగస్తులు.. నగరానికి వెళ్లే వారు ఇబ్బంది పడ్డారు. కారును,లారీని పక్కకు తప్పించడంతో ట్రాఫిక్ సమస్య పరిష్కారమైంది.

సర్కారు బడికి మహర్దశ

ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి విద్యార్థుల చదువుకు అగ్రస్థానం కల్పిస్తూ కోట్ల రూపాయలు వెచ్చించి ప్రభుత్వ ప్రాథమిక, ఉన్నత పాఠశాలలను ఆధునికీకరించారు. ప్రజాసంకల్ప యాత్రలో ప్రభుత్వ పాఠశాలల దుస్థితిని కళ్లారా చూసిన ఆయన కార్పొరేట్ స్కూళ్లకు ధీటుగా వాటిని తీర్చిదిద్దితున్నారు. 'మన బడి నాడు-నేడు' కార్యక్రమంలో భాగంగా ప్రభుత్వ పాఠశాలలను ఉన్న స్థితి నుంచి.. ఉన్నత స్థితికి తీసుకొస్తున్నారు. పాఠశాలల అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం కోట్ల రూపాయల నిధులు మంజూరు చేస్తోంది.

- 'నాడు–నేడు'తో హెచ్‌సీ వెంకటాపురం జెడ్పీ హైస్కూల్ ఆధునికీకరణ
- రూ.1.46 కోట్లతో అభివృద్ధి పనులు
- అదనపు తరగతి గదుల నిర్మాణం, వసతుల కల్పన
- విద్యార్థుల తల్లిదండ్రుల హర్షం



'నాడు-నేడు' పనులతో అభివృద్ధి చేసిన హెచ్‌సీ వెంకటాపురం జెడ్పీ హైస్కూల్

గోపాలపట్నం: జీవీఎంసీ 92వ వార్డు హెచ్‌సీ వెంకటాపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు మహర్దశ పట్టింది. మన బడి నాడు–నేడు కార్యక్రమం ద్వారా ఈ హైస్కూల్‌ను అద్భుతంగా తీర్చిదిద్దుతున్నారు. ఒకప్పుడు ఈ పాఠశాల చాలా అధ్వానంగా ఉండేది. విద్యార్థులు చదువుకునేందుకు, బ్రేక్ టైంలో ఆడుకునేందుకు నానా ఇబ్బందులు పడేవారు. పాఠశాల ప్రహరీ విరిగిపోవడంతో నిత్యం ఆకతాయిలు ఇక్కడ తిష్ట వేసేవారు. తరగతి గదుల్లో ఫ్యాన్లు, స్విచ్ బోర్డులు విరిగిపోయాయి. తరగతి గదులకు రక్షణ ఉండేది కాదు. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాకా ఇప్పుడా పరిస్థితి పూర్తిగా మారింది. నాడు–నేడు రెండో ఫేజ్‌లో ఈ పాఠశాల ఆధునికీకరణకు సుమారు రూ.1.46 కోట్లు మంజూరు చేశారు. ఈ నిధులతో అభివృద్ధి పనులు చేపడుతున్నారు.

విద్యార్థులు, ఉపాధ్యాయులు

ఈ ఏడాది 6 నుంచి 10వ తరగతి వరకు మొత్తం 268 మంది విద్యార్థులు చదువుతున్నారు. గత నాలు గేళ్లుగా ఏడాదికి 15 నుంచి 25 మంది చొప్పున విద్యార్థుల సంఖ్య పెరుగుతోంది. ప్రధానోపాధ్యాయుడు కె.కామేశ్వరరావుతో కలిపి మొత్తం 11 మంది ఉపాధ్యాయులు ఉన్నారు. వాచ్‌మెన్, ఆయా పనిచేస్తున్నారు. స్కూల్‌ను చక్కగా తీర్చిదిద్ది అన్ని వసతులు కల్పించారు. విద్యార్థులకు ఉపాధ్యా యులు క్రమశిక్షణతో కూడిన విద్యను బోధిస్తున్నారని తల్లిదండ్రులు చెబుతున్నారు. పాఠశాల అభివృద్ధిని చూసి వారంతా సంతోషం వ్యక్తం చేస్తున్నారు.



పనులు.. సౌకర్యాలు

- ఈ హైస్కూల్‌లో 8 తరగతి గదులు ఉండగా.. కొత్తగా మరో 5 గదులు మంజూరయ్యాయి. అందులో రెండింటి నిర్మాణాలు పూర్తయ్యాయి.
- వంటగది, టాయిలెట్ల నిర్మాణ పనులు 98 శాతం పూర్తి చేశారు.
- తరగతి గదులకు రక్షణగా ఐరెన్ గ్రిల్స్ ఏర్పాటు చేశారు.
- పాఠశాల ముఖద్వారం, ఇతర నిర్మాణాలు పూర్తి కావాల్సి ఉంది.
- ఆకతాయిలు లోనికి రాకుండా ప్రహరీని ఎత్తు చేశారు.
- పాఠశాలలో ఓపెన్ జిమ్ ఏర్పాటు చేయడంతో ఉదయం, సాయంత్రం వేళల్లో విద్యార్థులు వ్యాయామం చేస్తున్నారు.
- ఒక్కో తరగతి గదికి 4 చొప్పున ఫ్యాన్లు వచ్చాయి.
- నూతనంగా 8 ఐఎఫ్‌టీ ఫ్యానల్స్ మంజూరు అయ్యాయి.



తరగతి గదిలో పాఠాలు చెబుతున్న ఉపాధ్యాయిని

పాఠశాల రూపురేఖలు మారాయి



ఈ హైస్కూల్‌లో మా అబ్బాయి పదో తరగతి చదువుతున్నాడు. నాడు–నేడు కార్యక్రమం ద్వారా పాఠశాల రూపురేఖలు అద్భుతంగా మారాయి. విరిగిపోయిన స్కూల్ ప్రహరీని ఎత్తుగా నిర్మించి రక్షణ కల్పించారు. స్కూల్ కమిటీ సభ్యులు, పాఠశాల హెచ్‌ఎం కృషి వల్లే సాధ్యమైంది.

– నీలాపు దేవి, వెంకటాపురం

ప్రణాళికా బద్ధంగా పనులు చేపట్టాం



నాడు–నేడు పనులు మంజూరైన తరువాత పేరెంట్స్ కమిటీ మీటింగ్ నిర్వహించి పాఠశాల అభివృద్ధికి అంతా సహకరించాలని కోరాం. ప్రభుత్వం నుంచి నిధులు రాగానే త్వరితగతిని పనులు పూర్తి చేసేలా ప్రణాళికా బద్ధంగా చర్యలు చేపట్టాం. పాఠశాలలో సరస్వతీ దేవి విగ్రహంతోపాటు ప్రధాన గేటుకు ఇరువైపులా పలువురు జాతీయ నాయకుల విగ్రహాలు ప్రతిష్టిస్తాం. –నీలాపు శ్రీనివాసరెడ్డి, స్కూల్ కమిటీ మెంబర్, కంపరపాలెం

విద్యార్థుల్లో క్రమశిక్షణ పెరిగింది



మా అమ్మాయి ఈ పాఠశాలలో 8వ తరగతి చదువుతోంది. హెచ్‌ఎం చొరవ, ఉపాధ్యాయుల నాణ్యమైన భోదనతో విద్యార్థుల్లో క్రమశిక్షణకు ప్రాధాన్యం కల్పించారు. ఎప్పటికప్పుడు విద్యార్థుల తల్లిదండ్రులతో సమావేశాలు నిర్వహించడం వల్ల ఈ పాఠశాల ఎంతో అభివృద్ధి చెందింది.

– తుమ్మల చిట్టిబాబు, వెంకటాపురం

ఓటరు జాబితా తయారీలో నిర్లక్ష్యం వద్దు

- గోపాలపట్నం జీఎల్‌వోకు మెమో జారీ
- సకాలంలో పరిష్కరించకుంటే చర్యలు
- ఆర్డీవో హుస్సేన్ సాహెబ్



అధికారులకు సూచనలిస్తున్న ఆర్డీవో హుస్సేన్ సాహెబ్

విశాఖ విద్య: ఓటరు జాబితా తయారీలో నిర్లక్ష్యం వహించవద్దని పశ్చిమ నియోజకవర్గ ఎన్నికల రిటర్నింగ్ అధికారి, ఆర్డీవో హుస్సేన్ సాహెబ్ అన్నారు. గోపాలపట్నం తహసీల్దార్ కార్యాలయంలో మంగళవారం వివిధ రాజకీయపార్టీలు, నియోజకవర్గంలోని ఎన్నికల విధులు నిర్వర్తిస్తున్న అధికారులతో సమీక్షించారు. ఓటరు జాబితాలకు తుదిరూపు ఇచ్చేందుకు రాజకీయ పార్టీలు సహకరించాలన్నారు. కొత్తగా ఓటు నమోదు, నియోజకవర్గంలోని లేని వారి పేర్ల తొలగింపు వంటి అంశాల్లో తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఈ విషయంలో ఏమైనా అభ్యంతరాలు ఉంటే, సంబంధిత అధికారుల దృష్టికి తీసుకురావాలన్నారు. ఎన్నికల కమిషన్ ఇచ్చిన గడువు మేరకు ఈ నెల 9 వరకు నియోజకవర్గంలో 6,986 మంది ఓటు హక్కు కోసం కొత్తగా దరఖాస్తు చేసుకున్నారన్నారు. వీరిలో అర్హులైన వారికి ఓటు హక్కు కలిప్పించేలా దృష్టి పెట్టాలన్నారు. బీఎల్‌వో స్థాయిలో సమగ్ర పరిశీలన చేసి, సకాలంలో దరఖాస్తులను పరిశీలించాలని సూచించారు. బీఎల్‌వో లాగిన్‌లోకి వచ్చిన దరఖాస్తులను వారం రోజుల్లోగా పరిష్కరించాలని, ఈ విషయంలో నిర్లక్ష్యం వహిస్తే సహించేది లేదని హెచ్చరించారు. బీఎల్‌వోల పనితీరు పర్యవేక్షించాల్సిన బాధ్యత సంబంధిత అధికారులపై ఉందన్నారు. గోపాలపట్నం బీఎల్‌వో లాగిన్‌లో 8 దరఖాస్తులు పెండింగ్‌లో ఉండడంతో మెమో జారీ చేయాలని డిప్యూటీ తహసీల్దార్ శ్రీనివాసరావును ఆదేశించారు. సమావేశంలో జీవీఎంసీ జోన్–8 కమిషనర్ ఎం. మల్లయ్య నాయుడు, డిప్యూటీ తహసీల్దార్ శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

21 నుంచి విశాఖ వెస్ట్ క్రికెట్ లీగ్



క్రికెట్ లీగ్ పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న ఆడారి ఆనంద్‌కుమార్, శ్రీధర్‌రెడ్డి, జియ్యాని శ్రీధర్

గోపాలపట్నం: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి స్ఫూర్తితో యువతను ప్రోత్సహించేందుకు ప్రత్యేక కార్యక్రమాలు చేపడుతున్నట్లు ఎంఎస్‌ఎంఈడీసీ చైర్మన్, వైఎస్సార్‌సీపీ పశ్చిమ సమన్వయకర్త ఆడారి ఆనంద్‌కుమార్ తెలిపారు. ఇందులో భాగంగా ఈ నెల 21 నుంచి జనవరి 7 వరకు జగనన్న విశాఖ వెస్ట్ క్రికెట్ లీగ్ నిర్వహిస్తున్నట్లు చెప్పారు. మర్రిపాలెం వుడా లేఅవుట్‌లోని వైఎస్సార్‌సీపీ పశ్చిమ కార్యాలయంలో మంగళవారం క్రికెట్ లీగ్ పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇటీవల నిర్వహించిన జాబ్ మేళా ద్వారా సుమారు 1,800 మందికి ఉద్యోగాలు కల్పించామన్నారు. క్రికెట్ లీగ్ కోసం ప్రతి వార్డు నుంచి 4 టీమ్స్ సెలెక్ట్ చేస్తున్నామన్నారు. 14 వార్డుల నుంచి 56 జట్లు పాల్గొంటాయని, మొత్తంగా 96 మ్యాచ్‌లు జరుగుతాయని వెల్లడించారు. జనవరి 7న జింక్ గ్రౌండ్‌లో ఫైనల్ మ్యాచ్ నిర్వహిస్తామన్నారు. 16 ఏళ్ల నుంచి 30 ఏళ్ల వయసు వారు పాల్గొనవచ్చని, సాఫ్ట్ టెన్నిస్ బాల్‌తో పోటీలు జరుగుతాయన్నారు. ఆంధ్రా రంజీ ప్లేయర్స్ చేత ఈ పోటీలు నిర్వహిస్తామన్నారు. ప్రతిభ చూపించే జట్లకు మంచి బహుమతులు అందిస్తామని చెప్పారు.

రాష్ట్రంలో మొదలైన ఆటల పండగ

ఆడుదాం ఆంధ్రా ద్వారా రాష్ట్రంలో ఆటల పండగ మొదలైందని ఆడారి ఆనంద్‌కుమార్ అన్నారు. ఇప్పటికే ఆట వస్తువులు, క్రికెట్ కిట్లు ఆయా సచివాలయాలకు చేరాయని చెప్పారు. వాటిని క్రీడాకారులకు అందిస్తారన్నారు. ఆడుదాం ఆంధ్రా పోటీల ప్రారంభం సందర్భంగా బుధవారం ఉదయం భారీ ర్యాలీ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ పోటీల స్ఫూర్తితో క్రికెట్ లీగ్ ఏర్పాటు చేశామన్నారు. వివరాలకు 90008 18467, 90009 38467 నంబర్లలో సంప్రదించాలని కోరారు. కార్యక్రమంలో ఏపీ స్కిల్ డెవలప్‌మెంట్ జాబ్ ఫైర్ ప్రభుత్వ సలహాదారుడు మిలీనియం శ్రీధర్ రెడ్డి, డిప్యూటీ మేయర్ జియ్యాని శ్రీధర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ బీఎస్ కృష్ణ, కార్పొరేటర్లు గుండపు నాగేశ్వరరావు, ముర్రు వాణి, బల్ల లక్ష్మణరావు, క్లస్టర్ ఇన్‌చార్జులు, వార్డు అధ్యక్షులు, సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

వైఎస్సార్ బీమా పరిహారం అందజేత



మృతుడి భార్యకు బీమా నగదు అందిస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు

మల్కాపురం: జీవీఎంసీ 59వ వార్డు గణపతినగర్‌కు చెందిన టీడీపీ కార్యకర్త సేనాపతి సత్తిబాబు ఇటీవల మరణించాడు. మృతుడు వైఎస్సార్ బీమా కలిగి ఉండటంతో విషయం తెలుసుకున్న వైఎస్సార్‌సీపీ పశ్చిమ సమన్వయకర్త ఆడారి ఆనంద్‌కుమార్ వార్డు కార్పొరేటర్ పుర్రె పూర్ణశ్రీ యాదవ్‌కు ఫోన్ చేసి మృతుడి కుటుంబానికి బీమా పరిహారం అందేలా చర్యలు తీసుకోవాలనిసూచించారు. దీంతో ఆమె వైస్సార్‌సీపీ వార్డు అధ్యక్షుడు రేవళ్ల సత్యనారాయణ, సచివాలయ కన్వీనర్లు సరోజ, భరత్, లక్ష్మి తదితరులతో మంగళవారం మృతుడి ఇంటికి వెళ్లి తొలి విడతగా రూ.10 వేల నగదు అందించారు. మిగిలిన బీమా సొమ్ము మృతుడి భార్య బ్యాంక్ ఖాతలో జమ చేస్తారని తెలిపారు.

నూకాంబికకు పూజలు

మల్కాపురం: జీవీఎంసీ 59వ వార్డు హిమాచల్‌నగర్ గ్రామదేవత నూకాంబిక ఆలయంలో ఆలయ వార్షికోత్సవం సందర్భంగా మంగళవారం ప్రత్యేక పూజలు జరిగాయి. ఇండస్ట్రియల్ ఏరియా ట్రేడ్ యూనియన్ అధ్యక్షుడు పుర్రె సురేష్‌యాదవ్ అమ్మవారికి పంచామృతాలతో అభిషేకాలు చేశారు. గ్రామస్తులు, ఆలయ కమిటీ ప్రతినిధులు, వైఎస్సార్‌సీపీ నాయకులు పాల్గొన్నారు.



పూజల్లో పాల్గొన్న కార్పొరేటర్ నాగేశ్వరరావు

సింధియా: జీవీఎంసీ 40వ వార్డు ఏకేసీకాలనీలోని నూకాంబిక అమ్మవారి ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. కార్పొరేటర్ గుండపు నాగేశ్వరరావు అమ్మవారికి పసుపు–కుంకుమతో పూజలు, దీపారా ధన జరిపారు. భూలక్ష్మి, ఉమా, గురుభవాని సూర్యనారాయణ, భవానీ భక్తులు పాల్గొన్నారు.

అర్హులందరికీ సంక్షేమ ఫలాలు

- అందుకే రాష్ట్రానికి మళ్లీ జగన్ సీఎం కావాలి
- వైఎస్సార్‌సీపీ 'పశ్చిమ' సమన్వయకర్త ఆడారి ఆనంద్‌కుమార్



52వ వార్డులో పార్టీ జెండాను ఆవిష్కరిస్తున్న ఆడారి ఆనంద్ కుమార్, జియ్యాని శ్రీధర్



91వ వార్డు కార్యక్రమంలో మాట్లాడుతున్న బెహరా భాస్కరరావు

విశాఖ విద్య: అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందించడమే లక్ష్యంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వం పనిచేస్తుందని వైఎస్సార్ సీపీ పశ్చిమ నియోజకవర్గ సమన్వయకర్త ఆడారి ఆనంద్ కుమార్ అన్నారు. జీవీఎంసీ 52వ వార్డు మర్రిపాలెం వుడా లే అవుట్ దరి రజకవీధిలో మంగళవారం 'ఆంధ్రప్రదేశ్‌కు జగనే ఎందుకు కావాలంటే' కార్యక్రమాన్ని నిర్వహించారు. సచివాలయం పరిధిలో వివిధ పథకాల కింద లబ్ధిదారుల వివరాలతో కూడిన ప్రచార పోస్టర్ ఆవిష్కరించారు. అదే విధంగా పార్టీ జెండాను ఎగురవేశారు. ఈ సందర్భంగా ఆనంద్‌కుమార్ మాట్లాడుతూ రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే జగన్ మోహన్ రెడ్డి మళ్లీ ముఖ్యమంత్రి కావాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. వైఎస్సార్ సీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత, అంతకు ముందు రాష్ట్రంలో అభివృద్ధి ఎలా ఉందో ప్రజానీకం గ్రహించాలన్నారు. రాజకీయాలకు అతీతంగా ప్రతీ గడపకు సంక్షేమ పథకాలు అందించడమే లక్ష్యంగా సీఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వం పనిచేస్తుందన్నారు. అందుకే మళ్లీ సీఎంగా జగన్ కావాలన్నారు. నగర పాలక సంస్థ డిప్యూటీ మేయర్ జియ్యాని శ్రీధర్ మాట్లాడుతూ పశ్చిమ నియోజకవర్గంలో ఆడారి ఆనంద్ కుమార్ నాయకత్వంలో ప్రగతి పరుగులు పెడుతుందన్నారు. నియోజకవర్గంలో ఏ ఒక్కరికి కష్టం వచ్చినా నేనున్నానంటూ ఆనంద్ కుమార్ ముందుకొచ్చి సాయం అందిస్తున్న విషయాన్ని గుర్తించాలన్నారు. అలాంటి మానవత్వం ఉన్న మంచి మనిషి ఎమ్మెల్యే అయితే అందరికీ మేలు జరుగుతుందన్నారు. కార్యక్రమంలో మార్కెట్‌కమిటీ మాజీ చైర్మన్ బీఎస్. కృష్ణ, జియ్యాని మారుతి, సింహాచలం ట్రస్టు బోర్డు సభ్యురాలు శ్రీదేవి తదితరులు పాల్గొన్నారు.

సీఎం జగన్‌తోనే సుపరిపాలన

గోపాలపట్నం: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డితోనే సంక్షేమ పాలన సాధ్యమని, అందుకే ఆయనే మళ్లీ రావాలని జీవీఎంసీ కో ఆప్షన్ సభ్యుడు, జేసీఎస్ మండల అధ్యక్షుడు బెహరా భాస్కరరావు అన్నారు. 91వ వార్డు 481 సచివాలయ వద్ద ఆంధ్రప్రదేశ్‌కు జగనే ఎందుకు కావాలంటే కార్యక్రమం నిర్వహించారు. సచివాలయంలో ప్రభుత్వ పథకాల బ్యానర్ బోర్డును, జెండాను ఆయన ఆవిష్కరించి మాట్లాడారు. ప్రజలకు ఎంతో మేలు చేస్తున్న వైఎస్సార్‌సీపీ పశ్చిమ సమన్వయకర్త ఆడారి ఆనంద్‌కుమార్‌ను వచ్చే ఎన్నికల్లో గెలిపించుకోవాలన్నారు. కార్యక్రమంలో పార్టీ వార్డు అధ్యక్షులు అప్పలస్వామి నాయుడు, గుణిశెట్టి శ్రీనివారావు, గేదెల మురళీకృష్ణ, పొట్నూరి శంకరరావు, పీఎస్ రాజు, బల్లంకి వెంకటరావు, ఒ.అప్పలరాజు, పసుపురెడ్డి వెకటరమణ, పూటపల్లి గోవిందు,ఉష, రాజి, సుమతి, కడితిరాజు తదితరులు పాల్గొన్నారు.

జగనన్నను గెలిపించుకుందాం

మల్కాపురం: జీవీఎంసీ 60వ వార్డు వుడా కాలనీ సచివాలయం పరిధిలో క్లస్టర్–2 అధ్యక్షుడు అంగ రామ్‌ప్రసాద్, 58, 59, 60 వార్డుల పార్టీ పరిశీలకుడు, మాజీ కార్పొరేటర్ పిల్లా కన్నబాబు ఆధ్వర్యంలో వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమం నిర్వహించారు. అతిథిగా హాజరైన కార్పొరేటర్ పి.వి.సురేష్ పార్టీ జెండాను, సంక్షేమ పథకాల వివరాల డిజిటల్ బోర్డును ఆవిష్కరించారు. వచ్చే ఎన్నికల్లో ప్రజలంతా జగన్‌ను మళ్లీ గెలిపించాలని ఆయన కోరారు. పార్టీ నాయకులు ఆడారి హరీష్, మనోహర్, అంగ శ్రీను, పిల్లా అరుణ, రాధాకృష్ణ, మాత వెంకట రమణ, భీమ్ తదితరులు పాల్గొన్నారు.

దేశానికి దిక్సూచి

సింధియా: సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సంక్షేమ పాలన దేశానికే దిక్సూచిగా మారిందని వైఎస్సార్ టీయూసీ జిల్లా అధ్యక్షుడు కలిదిండి బద్రీనాథ్ అన్నారు. 62వ వార్డు అల్లూరి సీతారామరాజు కాలనీ సచివాలయ పరిధిలో కార్పొరేటర్, జీవీఎంసీ స్టాండింగ్ కమిటీ సభ్యుడు బల్ల లక్ష్మణరావు ఆధ్వర్యంలో ఆంధ్రప్రదేశ్‌కు జగనే ఎందుకు కావాలంటే.. కార్యక్రమం నిర్వహించారు. ముఖ్య అతిథిగా ఆయన వైఎస్సార్‌సీపీ జెండాను, సంక్షేమం, అభివృద్ధి కార్యక్రమాల డిజిటల్ డిస్‌ప్లే బోర్డును అవిష్కరించారు. సంక్షేమం కొనసాగాలంటే జగన్నను మళ్లీ గెలిపించాలని కోరారు. భోగవిల్లి నాగభూషణం, భీశెట్టి గణేష్, నక్కా సూర్యనారాయణ, రామకృష్ణ, వార్డు వాలంటీర్లు, గృహసారధులు, పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



60వ వార్డులో పార్టీ జెండాను ఎగురవేస్తున్న కార్పొరేటర్ సురేష్



62వ వార్డు కార్యక్రమంలో కలిదిండి బద్రీనాథ్

చికిత్స పొందుతూ వ్యక్తి మృతి



రాము (ఫైల్)

మల్కాపురం: ఈ నెల 10వ తేదీన డాక్‌యార్డ్ వంతెన సమీపాన జరిగిన ప్రమాదంలో గాయపడిన వ్యక్తి చికిత్స పొందుతూ మంగళవారం మృతి చెందాడు. వివరాలు.. 62వ వార్డు క్రాంతినగర్ ప్రాంతానికి చెందిన జి.రాము(35)ఓ సంస్థలో కార్మికుడిగా పని చేస్తున్నాడు. ఈ నెల 10న నగరం నుంచి సింధియా మార్గం వైపు తన ద్విచక్ర వాహనంపై వస్తూ ఎదురుగా వస్తున్న వాహనాన్ని ఢీ కొట్టి ప్రమాదానికి గురయ్యాడు.ఈ ఘటనలో రాము తలకు తీవ్ర గాయం కావడంతో వెంటనే కేజీహెచ్‌కు తరలించారు.అక్కడ చికిత్స పొందుతూ మంగళవారం మృతి చెందాడు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు మల్కాపురం పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

'పశ్చిమ' అభివృద్ధికి పెద్దపీట



వుడా లే అవుట్ రహదారిని ప్రారంభిస్తున్న ఆనంద్ కుమార్

విశాఖ విద్య: నియోజకవర్గంలో అభివృద్ధి పనులకు పెద్దపీట వేశామని వైఎస్సార్ సీపీ పశ్చిమ నియోజకవర్గ సమన్వయకర్త, ఏపీఎంఎస్‌ఎంఈడీసీ చైర్మన్ ఆడారి ఆనంద్ కుమార్ అన్నారు. డిప్యూటీ మేయర్ జియ్యాని శ్రీధర్‌తో కలసి మంగళవారం 52వ వార్డు పరిధిలో పలు అభివృద్ధి పనులను ప్రారంభించారు. మర్రిపాలెం వుడా లే అవుట్‌లో రూ.1.65 కోట్లతో నిర్మించిన బీటీ రోడ్లతో పాటు నేతాజీ నగర్‌లో రూ.13 లక్షలతో నిర్మించిన రహదారిని ప్రారంభించారు. రజక వీధిలో రూ.18 లక్షలతో నిర్మించతల పెట్టిన కళా వేదిక, వుడా లేఅవుట్‌లో రూ.16 లక్షలతో నిర్మించనున్న సచివాలయ భవన నిర్మాణ పనులకు శంకు స్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆడారి ఆనంద్ కుమార్ మాట్లాడుతూ కాలనీల్లోని అన్ని వర్గాల ప్రజానీకం అవసరాల మేరకు మౌలిక సౌకర్యాలు కల్పిస్తున్నామన్నారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ బీఎస్. కృష్ణ, పార్టీ నాయకులు శ్రీదేవి వర్మ, జియ్యాని మారుతి, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

గ్రామకంఠ స్థలాన్ని కాపాడండి

మల్కాపురం: జీవీఎంసీ 61వ వార్డు మల్కాపురం గ్రామకంఠ స్థలంలో జరుగుతున్న అనాధికార నిర్మాణంపై ఫిర్యాదు చేసేందుకు మాజీ డిప్యూటీ మేయర్ దాడి సత్యనారాయణ ఆధ్వర్యంలో మంగళవారం గ్రామానికి చెందిన వివిధ కులాల ప్రతినిధులు వైఎస్సార్‌సీపీ పశ్చిమ సమన్వయకర్త ఆడారి ఆనంద్‌కుమార్‌ను కలిసి సమస్యను వివరించారు. మల్కాపురంలో సుమారు 16 కులాలకు చెందిన విలువైన స్థలం ఉందని, దానిలో స్థానిక నగరాల సంఘం వారు తమ సంఘం కోసం కొత్తగా భవనాన్ని అనధికారంగా నిర్మిస్తున్నారన్నారు. దీనిని నిలిపేయాలని ఇటీవల స్పందన కార్యక్రమంలో ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. ఈ విషయంలో కలుగుజేసుకుని గ్రామకంఠ స్థలం ఆక్రమణకు గురికాకుండా చర్యలు తీసుకోవాలని ఆడారి ఆనంద్‌కుమార్‌ను గ్రామస్తులంతా కోరారు.

ఆశా కార్యకర్తల సమస్యలు పరిష్కరించాలి

విశాఖ విద్య: తమ సమస్యల పరిష్కారానికి రాష్ట్ర అసోసియేషన్ పిలుపు మేరకు ఈ నెల 14వ తేదీ రాత్రి నుంచి 15వ తేదీ వరకు ధర్నా చేస్తున్నట్లు బుచ్చిరాజుపాలెం ఆశ వెల్లడించారు. దీనిపై యూపీహెచ్‌సీ పరిధిలోని ఆశా కార్యకర్తలు మంగళవారం డాక్టర్ మానసకు వినతిపత్రం అందజేశారు.